17వ సూర్య నేటి దినపత్రిక
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
బుధవారం,22 మే 2024



## లక్ష్మీ నరసింహ స్వామి అలంకరణలో చిన్న వెంకన్న

**ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్:** ప్రఖ్యాతిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రం ద్వారకాతిరుమల చిన్న వెంకన్న ఆలయ లో వైశాఖ మాస తిరు కళ్యాణ మహొత్సవములు ఎంతో అట్టహాసంగా జరుగుతున్నాయి.అనివేటి కళ్యాణ మండపం ప్రాంగణంలో కోలాటం నృత్యాలు,కళాతోరణ వేదికపై సాంస్కృతిక కార్యక్రమాలు, ఆలయ ప్రాంగణంలో మెరిమెట్లు గొలిపే విద్యుత్ కాంతులతో ప్రకాశిస్తూ భక్తజనులను ఆకట్టుకుంటున్నాయి. కళ్యాణోత్సవాల్లో ప్రత్యేక అలంకరణలో భాగముగా స్వామి వారు లక్ష్మీ నరసింహ స్వామి వారి అలంకరణలో భక్తులకు దర్శన భాగ్యాన్ని కల్పించారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.





# బెట్టింగుల బెడద

**కూటమి గెలుస్తుందని,**
**వైసీపీదే విజయం అని పందాలు**
**ఫలానా అభ్యర్థి ఓడిపోతాడని, గెలిచే**
**అభ్యర్థి మెజారిటీల పైన కాయ్ రాజా కాయ్ !**
**రాష్ట్రంలో ముఖ్యనేతల గెలుపు పైనా,**
**మెజార్టీల పైనా పందాలు !**



**ఏలూరు, సూర్య బ్యూరో :** ఈ నెల 13వ తేదీన ఎన్నికల పోలింగ్ ముగిసింది. జూన్ 4వ తేదీన ఓట్ల లెక్కింపు జరగనుంది. ఈ లోపుగా ఎక్కడ చూసినా, ఏ ఇద్దరు కలుసుకున్నా, ఫోన్లు వచ్చినా, ఫోన్లు చేసినా మొట్టమొదటగా మీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎవరు గెలుస్తారు? రాష్ట్రంలో వైసిపి మళ్లీవస్తుందా? ఎన్డీఏ పక్కాగా గెలుస్తుందా? జగన్, చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్,రఘురామకృష్ణం రాజు, షర్మిల ఈ ఎన్నికల్లో విజయం సాధిస్తారా? ఒకవేళ గెలిస్తే వారి వారి మెజారిటీ ఎంత? ఇదే చర్చ రాష్ట్రవ్యాప్తంగా నడుస్తోంది. ఎంపీ అభ్యర్థులపై కన్నా ఎక్కువగా ఎమ్మెల్యే అభ్యర్థులపైనే పందాలుజరుగుతున్నాయి. పలుచోట్ల వచ్చే మెజారిటీపై కూడా పందాలు జరుగుతున్నాయి.ఎదుటి పార్టీ వ్యక్తి ఓడిపోతాడని కూడా పందాలు ప్రారంభమయ్యాయి. ఎక్కడ చూసినా ఈసారి ఎన్డీఏ గెలుస్తుందనే మాటలు వినిపిస్తున్న తరుణంలో సీఎం జగన్ చేసిన వ్యాఖ్యలు ఒక్కసారిగాఅందరినీఆశ్చర్యములో మంచెత్తాయి. మళ్లీ వైసిపి ప్రభుత్వం వస్తుందని ఆయన చేసిన ప్రకటనతో పందెం రాయుళ్లలో స్పీడ్ తగ్గింది. అయితే మీడియాలో రోజురోజుకు పెరుగుతున్న సర్వేలతో మళ్లీ బెట్టింగులు ఊపందుకున్నాయి. ఎక్కువగా ఎన్డీఏ అభ్యర్థులు గెలుస్తారని, వారి మెజారిటీ ఇంత అని, ఎదుటి పార్టీ వ్యక్తి ఎన్ని వేల ఓట్ల తేడాతో ఓడిపోతాడు అనే అంశంపై కూడా బెట్టింగులు జరుగుతున్నాయి. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో1 లక్ష నుండి50 లక్షల రూపాయల వరకుపందాలునడుస్తున్నట్టు సమాచారం. రాష్ట్రంలో అక్కడక్కడ కోట్లలో కూడా పందాలు జరుగుతున్నట్టు తెలుస్తోంది. బెట్టింగులు జిల్లాలో జరిగిన ఎన్నికల పైన,రాష్ట్రస్థాయిలో జరిగిన ప్రముఖుల ఎన్నిక పైనా జరుగుతున్నాయి. ఏది ఏమైనా ఈ బెట్టింగుల బెడద వచ్చే నెల నాలుగో తేదీ వరకు భరించక తప్పనిసరి పరిస్థితి నెలకొంది.

## ఓట్ల లెక్కింపులో రిటర్నింగ్ అధికారుల కీలక పాత్ర



**భీమవరం,మేజర్ న్యూస్:** జూన్ 4న నిర్వహించే ఓట్ల లెక్కింపులో రిటర్నింగ్ అధికారులు కీలక పాత్ర పోషించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ కౌంటింగ్ కేంద్రాల్లోనికి మొబైల్ ఫోన్లు అనుమతించరాదని జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరం నందు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అజిత వేజెండ్ల సంయుక్తంగా కౌంటింగ్ ఏర్పాట్లు, లెక్కింపు,బందోబస్తు, తదితర ఏర్పాట్లపై రిటర్నింగ్ అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి సుమిత్ కుమార్ మాట్లాడుతూ రిటర్నింగ్ అధికారి మొబైల్ఫోన్ మాత్రమే కౌంటింగ్హాల్లోకి తీసుకుని వెళ్ళే అవకాశం ఉందని,వాటి ద్వారా రౌండ్లవారీగా సమాచారం ఇవ్వవలసి ఉంటుందని తెలిపారు. పరిశీలకుల గదిలో, ఫోన్, ఫ్యాక్స్, ఇంటర్నెట్, టీవీ, ప్రోటోకాల్బృందం,సిబ్బంది అందుబాటులో ఉంచడం కోసం తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.కౌంటింగ్ ప్రక్రియ పరిశీలన కోసం మీడియా ప్రతినిధులనునిర్దేశించినప్రదేశంవరకే అనుమతించడం జరుగుతుందన్నారు. మీడియా సెంటర్ వరకూ మొబైల్ ఫోన్లను అనుమతించవచ్చునని తెలియచేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా జాయింటు కలెక్టరు, ఉండి అసెంబ్లీ నియోజక వర్గ రిటర్నింగు అధికారి సి.వి.ప్రవీణ్ ఆదిత్య, జిల్లా రెవిన్యూ అధికారి జె.ఉదయ భాస్కర రావు,జిల్లా అడిషనల్ ఎస్పీ వి.భీమారావు, ఏపీ టూరిజం జె.డి,ఆచంట నియోజకవర్గం రిటర్నింగు అధికారి వి.స్వామి నాయుడు,కెఆర్సి డిప్యూటీ కలెక్టరు,పాలకొల్లు రిటర్నింగు అధికారి బి.శివనారాయణరెడ్డి, నరసాపురంఆర్డీవో,రిటర్నింగ్అధికారి యం. అచ్యుతఅంబరీష్, భీమవరం ఆర్డీవో,రిటర్నింగ్ అధికారికె.శ్రీనివాసులు రాజు, తణుకు మున్సిపల్ కమీషనరు,రిటర్నింగ్ అధికారి బి.వెంకట రమణ,తాడేపల్లిగూడెం ఆర్డీవో,రిటర్నింగ్ అధికారి కె.చెన్నయ్య,ట్రైనీ డిప్యూటీ కలెక్టరు కానాల సంగీత్ మాధుర్,డియస్పిలు జి.శ్రీనివాస రావు,డి.యస్.ఆర్.యస్.యన్. మూర్తి, వి.నారాయణ స్వామి రెడ్డి, ఎలక్షన్ సూపరింటెండెంట్ సి.హెచ్.దుర్గా ప్రసాదు, డిప్యూటీ తహాశీల్దారు యం.సన్యాసి రావు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఆర్ఐ ప్రొఫైసర్ హరితకు పి.హెచ్.డిడిగ్రీ ప్రదానం



**అగిరిపల్లి,మేజర్ న్యూస్ :** మండల పరిధి పోతవరప్పాడు శివారు గోపాల పురంలో గల ఎన్నారై ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మెకానికల్ విభాగంలో అసోసియెట్ ప్రొఫైసర్గా సేవలందిస్తున్న తమ్మారెడ్డి హరితకు ఆంధ్ర యూనిర్సిటీ (విశాఖపట్నం) వారిచే పి.హెచ్.డి డిగ్రీ ప్రదానం చేసిన్నట్లు కళాశాల చైర్మన్ రావి వెంకట్రావు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఆంధ్ర యూనిర్సిటీ మెకానికల్ విభాగాధిపతి,ప్రొఫెసర్ డా'రామ్జీ ఆధ్వర్యంలో మైక్రోవేవ్ అబ్జాప్షన్ అండ్ స్ట్రక్చరల్ బిహేవియర్ ఆఫ్ పిసిఎన్ టి,ఎం జడ్ ఎఫ్ బెస్ట్ పాలిమర్ రాడార్ అబ్జార్బింగ్ స్ట్రాక్చర్ అను అంశం పై పరిశోధన చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ డా' వెంకట్రావు, ప్రిన్సిపాల్ డా'సి.నాగ భాస్కర్,అకాడమీక్ డైరెక్టర్ డా'జి.సాంబశివరావు,తదితరులు డా'హరిత ను సన్మానించారు.

## ప్రధమ శ్రేణి శాఖ గ్రంధాలయంలో శిక్షణా తరగతులు



**నర్సాపురం,మేజర్ న్యూస్ :** పట్టణంలోని గ్రేడ్ వన్ లైబ్రరీ నందు లైబ్రరీయన్ కేజే ఎస్ఎల్ కుమారి ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న వేసవిజ్ఞాన శిక్షణ తరగతులుకు విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొంటున్నారుమంగళవారంజరిగిన కార్యక్రమంలో" నిరంతర అ అభ్యాసమే.ఓవిజయం.మనిషి జీవితంలో నేర్చుకోవడం, అనేది నిరంతర ప్రక్రియ "అని నిరంతరం పుస్తక పఠనం చేయాలని ఉపాధ్యాయులుసిహెచ్ సతీష్ అన్నారు. అనంతరంచదవడం బి మాకిష్టం కార్యక్రమం,క్యారమ్స్ ,స్పోకెన్ ఇంగ్లీష్ క్లాస్లు,పాటలు పాడించడం దేశభక్తి గేయాలు,కథలు వినిపించడం నిర్వహించారు. ఈ శిక్షణ తరగతులలో స్కూల్ హెచ్ఎం నాగలక్ష్మి, సుధీర్ మోహన్ , సూర్యం బాబు, రాజు ,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీ కొనకళ్ళ ను పరామర్శించిన గౌడ సంఘ నేతలు



**కైకలూరు,మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ పార్లమెంట్ సభ్యులు కొనకళ్ళ నారాయణరావు ఇటీవల గుండెపోటుకు గురై విజయవాడ రమేష్ ఆస్పత్రిలో వైద్య సేవలు పొంది డిశ్చార్జ్ కావడంతో మంగళవారం కైకలూరు నియోజకవర్గ గౌడ సంఘం ఆధ్వర్యంలో సుమారు 20 కార్లతో 100 మంది కైకలూరు నుండి మచిలీపట్నంలోని ఆయన నివాసం వద్దకు భారీగా తరలివెళ్లి నారాయణ, బుల్లయ్యలను పరామర్శించారు. ఈ సందర్భంగా కొనకళ్ళ నారాయణ మాట్లాడుతూ తన ఆరోగ్యం బాగానే ఉందని మీ అందరి ఆశీస్సులతో చల్లగా ఉన్నానని తెలుపుతూ ఇంత పెద్ద ఎత్తున తనను పరామర్శించేందుకు కైకలూరు నియోజకవర్గం నుండి తరలివచ్చిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం రాష్ట్ర గౌడ సంఘ వైస్ చైర్మన్ పోసిన చెంచు రామారావు, బొర్రా చలమయ్య, కైకలూరు నియోజకవర్గం గౌడ సంఘ అధ్యక్షులు పోలగాని నాగరాజులు ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా ప్రజాక్షేత్రంలోకి రావాలని ఆకాంక్షించారు. పరామర్శించిన వారిలో మండవల్లి, ముదినేపల్లి, కైకలూరు, కలిదిండి మండలాల అధ్యక్షులు, గౌడ సంఘ నాయకులు తదితరులు ఉన్నారు.

# నిరంతర నిఘాలో స్ట్రాంగ్ రూమ్‌లు

**- జిల్లా ఎస్పీతో కలిసి పరిశీలించిన జిల్లా కలెక్టర్**



**ఏలూరు,మేజర్ న్యూస్:** ఈవియంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ల వద్ద నిరంతర బందోబస్తుతో పర్యవేక్షించడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ చెప్పారు. జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు చెందిన ఈవిఎంలు భద్రపరచిన వట్లూరు లోని సి.ఆర్.ఆర్. ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఈవిఎంల స్ట్రాంగ్ రూమ్ లను మంగళవారం జిల్లా ఎస్పీ డి. మేరీ ప్రశాంతితో కలిసి జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ సంయుక్తంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈవిఎంల భద్రతపై అనుక్షణం అప్రమత్తంగా ఉండాలన్నారు.ఈవిఎంలకు కేంద్ర, రాష్ట్ర సివిల్ పోలీసులతో మూడంచెల భద్రత కల్పించడం జరిగిందన్నారు. స్ట్రాంగ్ రూమ్ లకు ఉన్న తలుపులకు వేసిన తాళాలను వాటికున్న సీళ్లను, అన్నిచోట్లా సిసి కెమేరాల పనితీరును వారు క్షుణంగా పరిశీలించారు. మూడంచెలు గల కేంద్ర పోలీసు బలగాల గార్డును, జిల్లా ఆర్మ్ డ్,సివిల్ పోలీస్ బంధోబస్తును వారు పరిశీలించారు. స్ట్రాంగ్ రూమ్ ప్రాంగణంతోపాటు చుట్టుప్రక్కలప్రాంతాన్ని నోఫ్లై జోన్గా ప్రకటించడం జరిగిందన్నారు.జిల్లాఎస్పీ డి.మేరీ ప్రశాంతి మాట్లాడుతూ ఓట్ల లెక్కింపు రోజువరకు స్ట్రాంగ్రూమ్లకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ఎటువంటి సమన్వయ లోపం రానివ్వకుండా ప్రత్యేక పోలీస్ అధికారుల పర్యవేక్షణలో స్ట్రాంగ్ రూమ్ల భద్రతను పర్యవేక్షించడంజరుగుతుందన్నారు. వీరివెంట కైకలూరు, ఏలూరు అసెంబ్లీ నియోజక వర్గాల రిటర్నింగ్ అధికారులు కె.భాస్కర్, యం.ముక్కంటి, పలువురు పోలీస్ అధికారులు ఉన్నారు.

## జిల్లా కలెక్టర్ సారూ.. ఇదిగో ఇసుక గుట్టలు ..!

**- బండ్లబోరు షెడ్యూల్డ్ ఏరియాలో భవన నిర్మాణాలు**



**వేలేరుపాడు,మేజర్న్యూస్ :** మారుమూల ఏజెన్సీ చుట్టూ గోదావరి నది, సమీప వాగులలో ఇసుక సమృద్ధిగా ఉంటుంది.ఈ ఇసుక రవాణా పై ప్రభుత్వ అనుమతి తప్పని సరి.ఇసుక తరలింపులో అంతా తామే అన్నట్లు మండల స్థాయి అధికారులు వ్యవహరిస్తున్నారనేది బహిరంగ రహస్యం. అందుకేనేమో ఎక్కడ పడితే అక్కడ షెడ్యూల్డ్ ఏరియాలో భవన నిర్మాణాలు కొనసాగుతున్నాయి. కొందరు అధికారులు కాసులకు కక్కుర్తి పడి ఇసుక తరలింపులో చేయి కలుపుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.ఈ నేపథ్యంలో వేలేరుపాడు మెయిన్ రోడ్డు పక్కన భారీ భవనాల నిర్మాణానికి కావాల్సిన ఇసుకను తరలిస్తున్నారు. ఈ నెల 20 న జిల్లా కలెక్టర్ ఏజెన్సీలో ఇసుక ప్రాంతాలని సందర్శించి ఎవరైనా ఇసుక రవాణా చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించి వెళ్లారు. కానీ ఇక్కడ కొందరి అధికారుల తీరు భిన్నంగా ఉంది.అందుకే కాబోలు మెయిన్ రోడ్డు పక్కన భారీ భవనాలు నిర్మించడానికి ఇసుకను రవాణా చేస్తున్నాకాని తమ కేమి పట్టనట్లు వ్యవహ రిస్తుండటంపై అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. బండ్లబోరు గ్రామం మెయిన్ రోడ్డు పక్కన ఇసుక గుట్టలు ఉన్నప్పటికీ భాదితులపై ఎటువంటి చర్యలు తీసుకోక పోవడం గమనార్హం.ఈ విషయంపై స్థానిక యంఆర్ ఓ ను వివరణ కోరేందుకు ప్రయత్నించగా ఆయన అందుబాటులో లేరు. జిల్లా అధికారులు ఈ ప్రాంతానికి వచ్చే సమయంలో మెయిన్ రోడ్డు పక్కన ఇసుక గుట్టలు ఉన్నాయని మండల స్థాయి అధికారులు జిల్లా అధికారుల దృష్టికి తీసుకు రాకపోవడం పై అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.ఈ విషయం పై విచారణ చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## నా బాధ్యత మరింత పెరిగింది : ఎమ్మెల్యే నిమ్మల




**పాలకొల్లు, మేజర్ న్యూస్:** పాలకొల్లు నియోజకవర్గం నుంచి ప్రజలు మూడోసారి ఎమ్మెల్యేగా గెలిపించబోతున్నారని ఇది నా అదృష్టమని,ఈసారి నా బాధ్యత మరింత పెరిగిందని ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు అన్నారు. ఆయన కార్యాలయంలో మంగళవారం నియోజకవర్గంలోని పట్టణ వార్డులు, గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో టిడిపి,జనసేన,బిజెపి,శ్రేణులతో పాటు అభిమానులు,ప్రజలు వచ్చి మర్యాదపూర్వకంగా కలుస్తున్నారు. ప్రతి ఒక్కరు ఎమ్మెల్యే నిమ్మలను అభినందిస్తూ శాలువాలు కప్పి పుష్ప గుచ్ఛాలు అందిస్తున్నారు. మంచి మెజార్టీతో విజయం వరించబోతుందని దీమాగా చెబుతున్నారు.


ఎమ్మెల్యే రామానాయుడు ప్రతి ఒక్కరిని పేరుపేరునా ఆప్యాయంగా పలకరిస్తూ నా గెలుపునకు కృషి చేశారంటూ కృతజ్ఞతలు వ్యక్తపరుస్తున్నారు. అదే సమయంలో ఆయన దృష్టికి సమస్యలను తీసుకువస్తుంటే ఆలకించి తీర్చే బాధ్యత నాదంటూ భరోసా ఇస్తున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామానాయుడు మాట్లాడుతూ నాయోజకవర్గ ప్రజల రుణం తీర్చుకునేలా అధికారంలోకి రాబోయే టిడిపి జనసేన బిజెపి కూటమి ప్రజా ప్రభుత్వంలో పనిచేస్తానన్నారు. జగన్ ఐదేళ్ల పాలనలో నియోజకవర్గంలో రూపాయి అభివృద్ధి పని జరగకపోగా ఎక్కడ సమస్యలు అక్కడే తిష్ఠ వేసాయన్నారు.

## చిన్న వెంకన్నను దర్శించుకున్న ఎంపి మోపిదేవి దంపతులు



**ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్:** ద్వారకా ధీశుని ఆలయానికి మంగళవారం ఉదయం రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ కుటుంబ సమేతంగా విచ్చేశారు. వారికి ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలుకగా స్వామివారిని పద్మావతి ఆండాళ్ అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం ఆలయ ముఖ మండపంలో పండితులు వేద ఆశీర్వచనాలు పలికి ప్రసాదాలను సమర్పించారు.

## 5 వరకు బాణాసంచా తయారీ,వినియోగంపై నిషేధాజ్ఞలు




**ఏలూరు,మేజర్ న్యూస్:** ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల ఫలితాల కౌంటింగ్ మరియు ప్రకటనలో గెలుపొందిన అభ్యర్థులు వారి మద్దతుగా విజయోత్సవాలు నిర్వహించే క్రమంలో బాణాసంచా కాల్చడం వాటివల్ల తలెత్తే వివిధ పరిణామాలను దృష్టిలో వుంచుకొని జిల్లా ఎస్పీ వారి నివేదిక మేరకు ఏలూరు జిల్లా వ్యాప్తంగా బాణాసంచా తయారీ, రవాణా, విక్రయాలపై జూన్ 5వ తేదీవరకు తాత్కాలిక నిషేధం విధిస్తూ జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ ఉత్తర్వులు జారీచేశారు. శాంత భద్రతలను దృష్టిలో ఉంచుకొని ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో బాణాసంచా కాల్చడం మూలంగా తలెత్తే పరిణామాలను దృష్టిలో ఉంచుకొని ఈమేరకు నిషేధాజ్ఞలను విధిస్తూ ఉత్తర్వులు జారీచేశారు. ఈ నిషేధాజ్ఞలను క్షేత్రస్థాయిలో పటిష్టంగా అమలు జరిగేలా,బాణాసంచా కాల్చడం, తయారీ, రవాణాలను నిలుపుచేసే దిశగా చర్యలు తీసుకోవాలని ఏలూరు, నూజివీడు, జంగారెడ్డిగూడెం, రెవిన్యూ డివిజనల్ అధికారులను,జిల్లాలోని తహశీల్దార్లను జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ఆదేశించారు.

## కనీస ధరలు రాక నష్టాల్లో కొబ్బరి రైతులు.

**- కొబ్బరి రైతుల సంఘం రాష్ట్ర కన్వీనర్ కె.శ్రీనివాస్ డిమాండ్**



**ఏలూరు,మేజర్ న్యూస్:** కొబ్బరి కాయలకు కనీస ధరలురాక రాష్ట్రంలోని కొబ్బరి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, కొబ్బరి రైతులకు పెట్టిన పెట్టుబడి ఖర్చులు రావడం లేదని ఆంధ్రప్రదేశ్ కొబ్బరి రైతుల సంఘం రాష్ట్ర కన్వీనర్ కె.శ్రీనివాస్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం ఏలూరు అన్నే భవనం లో కొబ్బరి రైతుల సమస్యలపై ఆయన మాట్లాడారు. 1000 కొబ్బరికాయలకు రూ.8 వేలు మాత్రమే ధర వస్తోందన్నారు. వెయ్యి కాయలు కోసి గుట్టగా వేయడానికి రూ.3 వేలు ఖర్చవుతుందని చెప్పారు. తెగుళ్లు వలన దిగుబడులు బాగా తగ్గిపోయాయని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర మిల్లింగ్ కొబ్బరి క్వింటాల్కు రూ 11,160, బంతి కొబ్బరి క్వింటాల్కు రూ.12 వేలు రైతులకు ఏమాత్రం గిట్టుబాటు కాదని చెప్పారు. మద్దతు ధర క్వింటాల్కు రూ.15 వేలుకు పెంచాలని కోరారు. కొబ్బరి రైతులను ఆదుకోకపోతే ఆందోళనలకు కొబ్బరి రైతులంతా సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు.

## 5 వరకు డ్రోన్లతో చిత్రీకరణ నిషేధం




**ఏలూరు,మేజర్న్యూస్:** ఈవిఎంలు భద్రపరచిన ఏలూరు జిల్లా పెదపాడు మండలం వట్లూరు లోని సి.ఆర్.ఆర్. ఇంజనీరింగ్ కళాశాల పరిధిలో డ్రోన్లతో వీడియో,ఫొటోలు చిత్రీకరణ నిషేధిస్తూ జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ వె.ప్రసన్నవెంకటేష్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈవిఎంలు భద్రపరచిన స్ట్రాంగ్రూమ్ పరిధిలో మూడంచెల భద్రతఏర్పాటుచేయడం జరిగిందన్నారు. వట్లూరులోని సి.ఆర్.ఆర్. ఇంజనీరింగ్ కళాశాల పరిధిలోని ప్రాంతాన్ని ఈనెల 20వ తేదీ నుంచి జూన్ 5వ తేదీ వరకు నోఫ్లైజోన్గా ప్రకటించడం జరిగిందన్నారు.

ఈ నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు.అదేవిధంగాపోలింగ్కు వినియోగించిన ఈవిఎంలు, వివిప్యాట్లు భద్రపరచిన వట్లూరులోని సి.ఆర్.ఆర్. ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణం,చుట్టుప్రక్కల ఎటువంటి డ్రోన్లు ఎగరకుండా అన్ని భద్రతా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీని ఆ ఉత్తర్వుల్లో ఆదేశించారు.

సూర్య
www.suryaa.com
పశ్చిమ గోదావరి
బుధవారం
22 మే 2024


# పోలీసులు ముమ్మర తనిఖీలు

**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్:** పశ్చిమగోదావరి జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల,డిఎస్పి డి.ఎస్.ఆర్.వి.ఎస్.ఎన్ మూర్తి ఆదేశాల మేరకు పట్టణ సీఐ సుబ్రమణ్యం ఆధ్వర్యంలో మిలటరీ కాలనీలో సమశ్యాత్మక ప్రదేశాల్లో తనిఖీలు చేసి,అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ సీఐ మాట్లాడుతూ పట్టణంలో శాంతిభద్రలకు పూర్తిస్థాయిలో అమలు చేసేందుకు ఈ తనిఖీలు చేస్తూ,అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎవరైనా ఈసీ నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లిగూడెం టౌన్ ఎస్సైలు జే.వీ.ఎన్ ప్రసాద్,కె.సుధాకర్ రెడ్డి,సిబ్బంది పాల్గొన్నారు.



# వైయస్సార్ కాలనీలో కార్డాన్ సెర్చ్

ఏలూరు,మేజర్ న్యూస్: స్థానిక వన్ టౌన్ సర్కిల్ పోలీస్ స్టేషన్ పరిధిలో వైయస్సార్ కాలనీలో ప్రాంతాలలో కార్డాన్ సెర్చ్ ని నిర్వహించిన పోలీసులు. కార్డాన్ సెర్చ్ లో ప్రతి ఇంటిని క్షుణ్ణంగా పరిశీలన చేసి ఏమైనా అనుమానాస్పదమైనటువంటి సామాన్లను ఉన్నది లేనిది అనే విషయాలపై క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించిన పోలీసులు. సార్వత్రిక ఎన్నికలు ముగిసిన నేపథ్యంలో వైయస్సార్ కాలనీలో ఎవరైనా ప్రజా శాంతికి భంగం కలిగించే లాగా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని వన్ టౌన్ సర్కిల్ సిఐ.రాజశేఖర్ హెచ్చరించారు.



# త్రాగునీరు, విద్యుత్తు సరఫరా,ఓట్ల లెక్కింపు పనులు వేగవంతం

## - వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ వెల్లడి

**భీమవరం,మేజర్ న్యూస్:** జిల్లాలో త్రాగునీరు, విద్యుత్తు సరఫరా, జాతీయ ఉపాధి హామీ పనులు, ప్రతి ఒక్కరికీ పని కల్పించుటలో పక్కాగా అమలు చేస్తున్నామని, కౌంటింగు, లెక్కింపు, తదితర ఏర్పాట్లును వేగవంతం చేస్తున్నామని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కె.యస్. జవహర్ రెడ్డికి తెలిపారు. మంగళవారం వెలగపూడి సెక్రటేరియట్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. ప్రస్తుత వేసవిలో రాష్ట్రంలో ఎక్కడా త్రాగునీటికి ఎటువంటి సమస్య తలెత్తకుండా చూడాలని,ఏ చిన్న సమస్య వచ్చినా వెనువెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. బాటిల్స్, టిన్స్ ద్వారా పెట్రోలు అమ్మకాలను నిలుపుదల చేశామని, పక్కగా అమలు చేయాలన్నారు. బాణాసంచా తయారీ, రవాణా, వినియోగంపై రాష్ట్ర వ్యాప్తంగా నిషేధాజ్ఞలు ఉన్నాయని స్పష్టం చేశారు. ఎన్నికల ఫలితాల కౌంటింగు, ప్రకటనలో గెలుపొందిన అభ్యర్థులు వారి మద్దతుగా విజయోత్సవాలు



నిర్వహించే క్రమంలో బాణాసంచా కాల్చడం వాటివల్ల తలెత్తే వివిధ పరిణామాలను దృష్టిలో ఉంచుకుని కట్టుదిట్టంగా నిషేధాజ్ఞలను అమలు చెయ్యాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కె.యస్.జవహర్ రెడ్డి జిల్లా కలెక్టర్లకు ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టరు సుమిత్ కుమార్,డ్వామా పిడి యం.ప్రభాకర రావు,జిల్లా ఆర్డబ్ల్యూయస్ అధికారి బి.వి.వి. నాగేశ్వరరావు, విద్యుత్ శాఖ ఇఇ ఫీర్ అహ్మద్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

# జాడ లేని ఏలూరు కాలువ ఆధునీకరణ పనులు

**భీమడోలు, మేజర్ న్యూస్ :** కాలువలను కట్టి వేసిన సమయంలో ఏలూరు కాలువకు చేపట్టవలసిన అధునీకరణ పనుల జాడలేదు. ఇదే క్రమంలో నీటి ప్రవాహానికి అడ్డంకిగా ఏర్పడిన తూడు తొలగింపుకు నిధులు విడుదల కాలేదు. త్వరలో కాలువకు నీరు విడుదల చేసినప్పటికీ తూడు తొలగించని కారణంగా నీరు ముందుకు ప్రవహించే అవకాశం లేదు. దీని ప్రభావం తాగునీటితోపాటు వ్యవసాయ ,ఆక్వారంగాలపై తీవ్రంగా పడే అవకాశం ఉందని రైతుల అంటున్నారు. గుండుగొలను ఇరిగేషన్ కార్యాలయ పరిధిలోని నాలుగు మండలాల్లో గల ఆగడాల లంక ఛానల్ ,గుండుగొలను డిస్ట్రిబ్యూషన్ కమిటీ ,దెందులూరు డిస్ట్రిబ్యూషన్ కమిటీ ,ఏలూరు మెయిన్ కాలవలో తూడు తొలగింపుకు అనుమతులు కోరుతూ ఇరిగేషన్ అధికారులు రూ. 30 లక్షల అంచనా వ్యయంతో ప్రతిపాదనలను అధికారులకు ఆలస్యంగా సమర్పించారు .ఎన్నికల నిబంధన సాకుతో ఈ నిధులు ఇంతవరకు విడుదల కాలేదు .కార్యాలయ పరిధిలో సుమారు 20 వేల ఎకరాల విస్తీర్ణంలో వరిసాగు జరుగుతుంది. కాలువ ద్వారా గుండు గొలను కార్యాలయ పరిధిలోని నాలుగు మండలాలకు చెందిన వివిధ గ్రామాల తో పాటు ఏలూరు కూడా తాగునీటి సరఫరా జరగవలసి



ఉంది. కానీ కాలువలు వదిలిన తర్వాత కాలువలో తూడు ఉన్న కారణంగా మీరు ముందుకు వెళ్ళే అవకాశము లేక కాలువ కు నీరు వదిలిన తొలిదశలోనే నీటి ఎద్దడి ఏర్పడే అవకాశం ఉంది. ఇంక కాలువను వదలడానికి కొంత సమయం ఉన్నందున అత్యవసర ప్రాతిపదికన తూడు తొలగింపుకు నిధులు మంజూరు చేయడంతో పాటు ఆ పనులు కాలువల వదలడానికి ముందే చేపట్టాలని రైతులు కోరుతున్నారు. ప్రస్తుతం ఏలూరు సమీపంలో కాలువపై అదనపు వంతెన నిర్మిస్తున్న నేపథ్యంలో అక్కడ ఏర్పాటు చేసిన అడ్డంకులు తొలగించి దానితోపాటు ఆ ప్రాంతంలో పెరిగిపోయిన తూడు తొలగిస్తే తప్ప ఏలూరు కు తాగునీటి కష్టాలు తప్పే పరిస్థితి కనపడటం లేదు.

# రైల్వే ట్రాక్ వద్ద గుర్తు తెలియని వ్యక్తి మృతి




**ఏలూరు,మేజర్ న్యూస్:** ఏలూరు జూట్ మిల్లు రైల్వే బ్రిడ్జి క్రింద రైల్వే ట్రాక్ వద్ద గుర్తు తెలియని సుమారు 35-40 సం.ల వయస్సు గల పురుషుడు గుర్తు తెలియని రైలు బండి ప్రమాదంలో మృతి చెంది ఉన్నాడు. మృతుని ఎత్తు సుమారుగా 5.4 సామాన్య దేహ ధారుడ్యము, చామన ఛాయ, కోలముఖము,నల్లని జుట్టు మరియు మాసిన గెడ్డం కలిగి ఉన్నాడు. మృతుడు ఆకు పచ్చ రంగు పొట్టి చేతుల టి.షర్ట్ నీలం రంగు జీన్ ప్యాంటు ధరించి ఉన్నాడు. ఏలూరు రైల్వే ఎస్ఐ డి.నరసింహారావు 9502097672 కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మృతదేహాన్ని ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో భద్రపరిచారు. మృతిని వివరాలు తెలిసిన వారు ఎస్ఐని సంప్రదించాలని కోరారు.

# మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేసిన సిబ్బందికి అభినందనలు



**ఏలూరు,మేజర్ న్యూస్:** విద్యుత్ పంపిణి సంస్థ ఏలూరు సర్కిల్ ఉద్యోగుల ఆద్వర్యంలో మజ్జిగా చలివేంద్రన్ని నిర్వహించడం పై జిల్లా అధికారులు యం.ముక్కంటి,ఎన్ ఎస్ కృపవరం విద్యుత్ శాఖ అధికారులు సిబ్బందిని అభినందించారు. ఏలూరు శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయం వద్ద మంగళవారం ఏ పి ఈపీడిసిఎల్ ఎస్ ఈ సాల్మన్ రాజు తో కలిసి జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి ఎన్.కృపవరం,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎం.ముక్కంటి లు మజ్జిగా చలివేంద్రం లో మజ్జిగను పంపిణి చేశారు. ఈ సందర్భంగా మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేసిన ఈపీడీసీఎల్ ఉద్యోగులను ఆయన అభినందనందిచారు. కార్యక్రమంలో ఈపీడీసీఎల్ ఏలూరు సర్కిల్ ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

# భీమడోలులో ఘనంగా నిర్వహించిన రాజీవ్ గాంధీ వర్ధంతి



**భీమడోలు,మేజర్ న్యూస్ :** మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని కాంగ్రెస్ శ్రేణులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యర్రం శెట్టి ఏడుకొండల ఆధ్వర్యంలోమంగళవారం భీమడోలులో నిర్వహించారు.తొలుత గాంధీబొమ్మసెంటర్లో ప్రత్యేకంగా నిర్వ హించిన కార్యక్రమంలో భాగంగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి సత్కరించారు. నివాళులను సమర్పించారు. ఈ సందర్భంగా యర్రంశెట్టి ఏడుకొండలు మాట్లాడుతూ, దేశంలో ఐటీ రంగ ప్రవేశానికి రాజీవ్‌గాంధీ చేసిన కృషి గురించి వివరించారు. కార్యక్రమంలో పసల వెంకటరావు ఐవిఅచ్యుతం ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

# ఆగడాలలంకలో 54 మద్యం బాటిళ్లు, 15 లీటర్ల నాటు సారా స్వాధీనం

**భీమడోలు, మేజర్‌న్యూస్:** ఏలూరు జిల్లాలో గత 24 గంటల్లో 20 చోట్ల జరిగిన కార్డెన్ అండ్ సెర్చ్ సీజర్ల వివరాలు ఈ విధంగా ఉన్నాయి. భీమడోలు పిఎస్ పరిధిలో గల ఆగడాల లంక గ్రామం నందు కార్డన్ అండ్ సెర్చ్ చేయగా మద్యం బాటిల్స్ 54 వాటి మొత్తం విలువ 7,520 రూపాయలు, 15 లీటర్ల నాటుసారా, గ్యాస్ సిలిండర్-1, గ్యాస్ స్టవ్-1 వంట పాత్రలు -3 దాని మొత్తం విలువ 7,500 స్వాధీనము చేసికొని వాటిని కలిగి ఉన్న ముద్దాయిలపై భీమడోలు పిఎస్ నందు ఎఫ్ ఐ ఆర్ లు నమోదు చేసినట్లు భీమడోలు ఎస్సై తెలిపారు.

# పోలవరం స్ట్రాంగ్ రూమ్‌ల భద్రత పరిశీలించిన ఐటిడిఏ పీఓ

**ఏలూరు,మేజర్‌న్యూస్:**పోలవరంనియోజకవర్గ ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద భద్రతను ఐటిడిఏ పీఓ పోలవరం నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి యం.సూర్యతేజ మంగళవారం పరిశీలించారు. ఏలూరు లోని సర్. సి.ఆర్. ఇంజనీరింగ్ కళాశాల లో ఏర్పాటు చేసిన ఈవీఎంల స్ట్రాంగ్ రూంను అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా సూర్యతేజ మాట్లాడుతూ ఈవీఎంల భద్రత అనుక్షణం అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈవీఎం లకు ప్రభుత్వం మూడ ంచెల భద్రత కల్పించిందన్నారు. తలుపులకు వేసిన తాళాలను,తాళాలకున్న సీళ్లను క్షుణ్ణంగా పరిశీలించారు.

అన్ని చోట్లా సీసీ కెమెరాలు పరిశీలన చేశారు. తనిఖీ అనంతరం సందర్శకుల రిజిష్టర్ లో సంతకం చేశారు. మూడంచెలు గల కేంద్ర పోలీసు బలగాల గార్డును,జిల్లా ఆర్మ్డ్ పోలీసు గార్డు,సివిల్ పోలీసు బందోబస్తులను పిఓ పరిశీలించారు. ఇక్కడి పరిస్థితులను నిరంతరం




పర్యవేక్షించాలన్నారు. ఎలక్షన్ కమిషన్ నిబంధనల ప్రకారం అన్ని విధాలుగా జాగ్రత్తలు వహించాలన్నారు. ఈవిఎం కంట్రోల్ రూంను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పోలవరం నియోజకవర్గ రెవిన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలి

**నిడమర్రు,మేజర్ న్యూస్:** జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి ఏలూరు డిఎస్పి ఈ శ్రీనివాసులు ఆదేశాలపై నిడమర్రు సిఐ ఎం.సుభాష్ ఆధ్వర్యంలో అడవికొలను గ్రామంలో సార్వత్రిక ఎన్నికలు ముగిసిన నేపథ్యంలో పచ్చని గ్రామాలలో ఎటువంటిఅవాంఛనీయ సంఘటనలు జరగకుండా గ్రామంలో ఉన్న అన్ని పార్టీల వారితో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిడమర్రు ఎస్ఐ శ్రీనివాసు అన్ని పార్టీల ప్రతినిధులతో మాట్లాడుతూ గ్రామాలలో ఒకరికి ఒకరు కలిసిమెలిసి ఉండాలి తప్ప పార్టీలో పేరుతో ఇటువంటిఅవాంఛనీయ సంఘటనలకు పాల్పడరాదని అన్నారు. పచ్చని పల్లెలలో సాంప్రదాయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు ఏ విధమైనటువంటివిషయాలపై గొడవలు చేసుకోరాదని,ఏదైనా



చిన్న సమస్య ఏర్పడిన సమయంలో పోలీసు వారికి తెలియజేసి నాపరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

# జంతు సంరక్షణ ప్రత్యేక పర్యవేక్ష అధికారిగా డీఎస్పీ కె.ప్రభాకరరావు

**ఏలూరు, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఆదేశాల పై జంతు సంక్షేమ బోర్డు జారీ చేసిన మార్గదర్శకాలను అనుసరించి జంతువుల అక్రమ రవాణా, జంతువుల వధను నిరోధించడానికి జిల్లాకు ఒక నోడల్ అధికారిని నియమించారు. పెదవేగి డిటిసి డీఎస్పీగా బాధ్యతలు నిర్వహిస్తున్న కేప్రభాకర్‌రావును ఏలూరుజిల్లాకు నియమించారు. జంతువుల అక్రమ రవాణా, గోవధ విషయంలో హైకోర్టు ఆదేశాలు, నిబంధనలను ఉల్లంఘిస్తే కఠినచర్యలు తీసుకునేందుకు ఈ నియామకం



చేపట్టింది.ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై ఎప్పటికప్పుడు సమాచారం సేకరించి చట్టపరమైన చర్యలు తీసుకునేలా ఆయా నోడల్ అధికారులకు ప్రత్యేక ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా డీజీపీ కార్యాలయం నుంచి ఏలూరు జిల్లా ఎస్పీ కార్యాలయానికి ఆదేశాలు వచ్చినట్లు గా ఏలూరు జిల్లా ఎస్పీ డి. మేరీ ప్రశాంతి ఒక ప్రకటనలో తెలిపారు. కనుకప్రజలు జంతువుల అక్రమరవాణా, గోవధ విషయంలో ఏలూరు జిల్లానోడల్ అధికారి ఫోన్ నెంబర్ 919440404010కు సమాచారం అందించవలసినదిగా కోరారు.

# ఇంగ్లీష్ గ్రామర్,గణితం సులువుగా చేయడంపై అవగాహన

**భీమడోలు,మేజర్‌న్యూస్ :** మారిన విద్యా విధానానికి అనుగుణంగా విద్యార్థులు మాతృభాషతో పాటు ఇంగ్లీష్‌ను కూడా నేర్చుకోవాలని, మానవతా సంస్థ కెరియర్ గైడెన్స్ జిల్లా డైరెక్టర్ టి.వి. ఉమామహే శ్వరరావు



కోరారు. స్థానిక శాఖా గ్రంథాలయంలో మంగళవారం గ్రంథ పాలకులు కె.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వేసవి విజ్ఞానశిబిరం కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఆంగ్లభాషపరిచయం,నేర్చుకునే విధానం గురించి వివరించారు. కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్‌గా వ్యవహరించిన ఉమామహేశ్వరరావు విద్యార్థులకు ఇంగ్లీష్ గ్రామర్, సులువుగా అర్థం చేసుకోవడం, రాయటం వంటి అంశాల గురించి వివరించారు. విశ్రాంత ఉపాధ్యాయులైన ఉమామహేశ్వరరావు విద్యార్థులకు వీటితో పాటు లెక్కలను సులువుగా చేయటం గల చిట్కాలు, సారాంశాలను వివరించారు.

# ఓట్ల లెక్కింపు ప్రక్రియ పూర్తయ్యే వరకు బాణాసంచాపై నిషేధం

**పెదవేగి,మేజర్‌న్యూస్:**ఐజిపి,ఏలూరు రేంజ్, సూపరింటెండెంట్ఆఫ్‌పోలీసు,ఏలూరు ఉత్తర్వుల మేరకుపెదవేగి,దెందులూరుపెదపాడు మండలాల ప్రజలు ప్రశాంతంగా ఉండాలని సిఐ కే శ్రీనివాస్ కుమార్ తెలిపారు.జనరల్ ఎలక్షన్కు సంబంధించి వచ్చేనెల4వ తేదీనఓట్లలెక్కింపు ఉన్న సందర్భంగా ఓట్ల లెక్కింపు ప్రక్రియ పూర్తి అయ్యేంతవరకు ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున మండలం లోని ప్రజలు ఎవ్వరూ కూడా బాణాసంచా నిల్వలు కలిగి ఉండటం కానీ, అమ్మడం కానీ చేయరాదని పేర్కొన్నారు. అంతేకాకుండా పెట్రోల్ బంకుల

నిర్వాహకులు కంటైనర్లు, బాటిల్లలో,పెట్రోల్, డీజిల్ పోయవద్దని, వాహనాల్లో మాత్రమే ఇంధనం నింపాలనిపెట్రోల్‌బంకు నిర్వాహకులను ఆదేశించారు.అలాకానీ యెడల మీపై పోలీసు వారు తీసుకోను చట్టపరమైన చర్యలకు బాధ్యులు అవుతారని సీఐ వివరించారు.

# పుస్తక పఠనంతో వినోదంతో పాటు విజ్ఞానం

**పెరవలి,మేజర్‌న్యూస్:**తీపర్రుశాఖా గ్రంథాలయంలో మే 21వ తేదీ మంగళవారం వేసవి విజ్ఞాన శిబిరం కార్యక్రమం నిర్వహించడంజరిగినది.ఈ కార్యక్ర మంలో విద్యార్థులచే కథలు చదివించడం కథలు వినిపించడం జరిగినది. రిసోర్స్ పర్సన్ మిర్యాల ప్రియాంక విద్యార్థులకు మ్యాథమెటిక్స్ మరియు ఇంగ్లీష్ వర్డ్స్ డిక్టేషన్ మరియు జనరల్ నాలెడ్జ్ చెప్పడం జరిగినది. ఈ కార్యక్రమంలో 19 మంది విద్యార్థులుపాల్గొనడం జరిగినది. విరామ సమ యంలో విద్యార్థులకు స్నాక్స్ పంచడం జరిగినది ఇన్నర్ గేమ్స్ ఆడించడం జరిగినది అని లైబ్రరీఎన్ పెచ్చేటి జయలక్ష్మి తెలియజేశారు.

# పిఠాపురంలో అంబేద్కర్ విగ్రహం ధ్వంసం

## - నిందితులను శిక్షించాలంటూ రోడ్డుపై బైఠాయించిన స్థానికులు

**పిఠాపురం,మేజర్‌న్యూస్ :** పిఠాపురం పట్టణం అగ్రహారం నంది బొమ్మ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహాన్ని గుర్తుతెలియనివ్యక్తులు ధ్వంసం చేశారు విగ్రహం ధ్వంసం విషయం తెలుసుకున్న స్థానిక కాలనీవాసులు అంబేద్కర్‌విగ్రహంఎదురుగా రోడ్డుపై బైఠాయించారు. స్థానిక నాయకులు వజ్రపు వీరేష్, వజ్రపు బాబి, బత్తిన రాజశేఖర్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు రూరల్ సిఐ వైఆర్‌కె శ్రీనివాస్ ఆధ్వర్యంలో అడిషనల్ ఎస్సై వెంకటేష్, పిఠాపురం రూరల్ ఎస్సై గుణశేఖర్, గొల్లప్రోలు ఎస్సై బాలాజీ సంఘటనా స్థలానికి చేరుకున్నారు. సంఘటన వివరాలు అడిగి తెలుసుకున్నారు. అంబేద్కర్ విగ్రహం ధ్వంసానికి పాల్పడిన వారిని అతి త్వరలోనే పట్టుకుంటామని, దోషులెంతటివారైనా వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని స్థానికులకు హామీ ఇచ్చారు. పోలీసుల హామీతో స్థానిక కాలనీవాసులు నిరసన విరమించారు. ధ్వంసమైన అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# మాజీ ప్రధాని రాజీవ్ గాంధీకి నివాళులు




**ఏలూరు,మేజర్ న్యూస్:** భారతరత్న మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 33వ వర్ధంతి సందర్భంగా ఏలూరు జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జిల్లా పార్టీ అధ్యక్షులు రాజనాల రామ్మోహన్ రావు ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీచిత్ర పటానికి పూలమాలల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాజనాల మాట్లాడుతూ దేశభక్తులకు దేశఅభివృద్ధికిభారతదేశంలో మొట్టమొదటిగాఇంటర్నెట్ పరిచయం చేసి దేశం,టెక్నాలజీ రంగంలో ఇంత ముందులో ఉండటానికి ఎంతో కృషి చేశారని కొనియాడారు.

ఏలూరు బ్లాక్ టు ప్రెసిడెంట్ లంక రామ్మోహన్ ,నగర ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్య శర్మ,జిల్లా మీడియా కోఆర్డినేటర్ యోహాన్ రాజు నగర్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు కెఎస్ఎన్ మూర్తి ఎస్సీ సెల్ నగర అధ్యక్షుడు నల్లగట్ల అనిల్ కుమార్ కాంగ్రెస్ వెంకటేశ్వరరావు సూర్యనారాయణ సేవాదళ్ సుంకర సుబ్బారావు తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# పెరవలి శాఖ గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం

**పెరవలి, మేజర్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండల కేంద్రంలోని శాఖ గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం నిర్వహించాము అని గ్రంథాలయ అధికారి కే వెంకటేశులు మేజర్ న్యూస్ కు తెలియజేశారు. జిల్లా గ్రంథాలయ సంస్థ పౌర గ్రంథాలయ శాఖ వారి ఉత్తర్వులు ప్రకారం మే 17వ తేదీ నుండి ఈ శిక్షణా శిబిరాలు నిర్వహించడం జరుగుతున్నది అన్నారు మే 21వ తేదీ మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులకు కథల నేర్పించడం చదివించడం డ్రాయింగ్ మరియు వివిధ కార్యక్రమంలో విద్యార్థులకు నైపుణ్యత నేర్పించడం జరిగినది అన్నారు. ప్రతిరోజు ఉదయం 8 గంటల నుండి 11:30 వరకు సమ్మర్ క్లాసులు నిర్వహించడం జరుగుతున్నది. ఈ అవకాశాన్ని విద్యార్థిని విద్యార్థులు ఉపయోగించుకోవాలని గ్రంథాలయాధికారి కే వెంకటేశులు కోరారు.

# శ్రీ రామ కృష్ణ సేవా సమితి కానూరు వారి వేసవి శిక్షణా శిబిరం ముగింపు వేడుక

**పెరవలి, మేజర్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం నడుపల్లి గ్రామంలో శ్రీ శారదా నివేదిత బాల వికాస్ భవన్ లో మే 21వ తేదీ మంగళవారం శ్రీ రామకృష్ణ సేవా సమితి కానూరు వారి వేసవి శిక్షణ శిబిరం ముగింపు వేడుక అత్యంత వైభవం గా జరిగింది. ఈ వేడుక లో యోగ, ప్రార్థనా శ్లోకాలు, పద్యాలు, నీతి శ్లోకాలు భక్తి పాటలు పోటీలలో గెలుపొందిన విద్యార్థుల కు బహుమతి ప్రధానోత్సవం నడుపల్లి గ్రామ పెద్దలు అన్నమ రెడ్డి రవీంద్ర నాథ్ చౌదరి , అమరేశ్వర రావు, దివిలి సుబ్రహ్మణ్యం చేతుల మీదుగా జరిగింది. గిరి వెంకట రత్నం మాస్టారు మాట్లాడుతూ వినయ, విధేయతలు నేటి తరానికి నేర్పిస్తున్న శ్రీ రామ కృష్ణ సేవా సమితి ఓర్పును కొనియాడారు. గ్రామ పెద్దలు, విద్యార్థుల తల్లి తండ్రుల ప్రోత్సాహం తోనే మేము ఈ విద్యా కార్యక్రమాలు చేయగలుగు తున్నామని శ్రీ రామ కృష్ణ సేవా సమితి అధ్యక్షులు చామర్తి సత్యనారాయణ తెలిపారు. ఈ శిబిరానికి సేవలు అందించిన బాపట్ల వాస్తవ్యులు జ్యోత్స కి , తణుకు వాస్తవ్యులు సత్యనారాయణ రాజు కి, గోపాల్ రెడ్డి కి, అక్కింశెట్టి రాంబాబు కి కార్యదర్శి ప్రసాద్ రాజు ధన్యవాదములు తెలిపారు.

# అన్నవరప్పాడు వెంకన్న ఉత్సవాల్లో సామూహిక కుంకుమార్చన

**పెరవలి, మేజర్ న్యూస్ :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరప్పాడు గ్రామంలో 16 నెంబర్ జాతీయ రహదారి ప్రక్కన వేంచేసి ఉన్న శ్రీ అలిమేలు మంగ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు లో భాగంగా మూడవరోజు మే 21వ తేదీ మంగళవారం మహిళల చే సామూహిక కుం కుమార్చన లు నిర్వహించారు. పూజలో పాల్గొన్న మహిళలకు గాజులు అమ్మవారి వస్త్రము పూజా ద్రవ్యాలను ఆలయ అధికారులు అందించారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారి మీసాల రాధాకృష్ణ మాట్లాడుతూ ఉత్సవాలు ప్రారంభమై రెండు రోజులు పూర్తయాత్యయని మూడో రోజు ఈ కుంకుమార్చనతోపాటు సదస్యంఅనే కార్యక్రమంలో మహదాశిర్వాచ నంనిర్వహి ంచామన్నారు. ఈ ఉత్సవాలు ఐదు రోజులు శ్రీమాన్ ఖండవల్లి రాజేశ్వర వరప్రసాదాచార్యులు ఆచార్యపమున శ్రీ వాడపల్లి శేషాచార్యులు బ్రహ్మోత్సవము న స్వామివారి కార్యక్రమాలు జరుపుతున్నామని తెలియజేశారు.